# కర్నూలు । నంద్యాల
# వార్త

24 ఆగస్టు 2025 ఆదివారం పేజీలు 4


## పర్యావరణ పరిరక్షణలో భాగంగా.. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

**– స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ పెద్దఎత్తున పాల్గొనాలి : జిల్లా కలెక్టర్**



**నంద్యాల టెక్కె, 23 ఆగస్టు, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు ప్రజలందరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా స్థాయి నుంచి మండల, గ్రామ స్థాయి వరకు నిర్వహించే ఈకార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కలుగుతుందని ఈవిషయంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. రోజువారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు ఉపయోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్వచ్ఛ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం ద్వారా జిల్లా శుభ్రంగా ఉంటుందన్నారు. అధిక వర్షాల కారణంగా నీటినిల్వలు ఉండడం వల్ల డయేరియా ప్రబలకుండా విస్తృత చర్యలు పాటిస్తూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో విస్తృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పిచ్చిమొక్కలు, చెత్త వ్యర్థాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తొలగించారు. అదేవిధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈకార్య క్రమంలో డీఆర్‌ఓ రామునాయక్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగలాపురంలో.. మొక్కలు నాటిన కలెక్టర్

**గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** స్వర్ణ ఆంధ్ర , స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గూడూరు మండలం నాగలాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన నాగలాపురంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులతో పాటు అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని గ్రామ శివారి నుండి సుంకులమ్మ గుడి వరకు నిర్వహించిన వర్షాకాల పరిశుభ్రత అనే థీమ్ ర్యాలీ లో కూడా కలెక్టర్ రంజిత్ బాషా పాల్గొన్నారు అనంతరం సుంకుల పరమేశ్వరి దేవాలయం సమీపంలో చెట్లను నాటారు ఆయన గ్రామంలో నిర్వహించుకుంటున్న హౌసింగ్ లే అవుట్లను పరిశీలించారు అదేవిధంగా లబ్ధిదారులతో మాట్లాడుతు పను వేగవంతం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు .అవసరమైతే బ్యాంకు అధికారులతో మాట్లాడి లోన్లను ఇప్పించే విధంగా చర్య తీసుకోవాలని అధికారులకు సూచించారు . ఆ తరువాత అంగన్వాడి కేంద్రాలలో పర్యటించి పిల్లలకు నేను ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సందీప్ గూడూరు తాసిల్దార్ వెంకటేష్ నాయక్ కే నాగలాపురం సర్పంచ్ నయోమి తదితరులు పాల్గొన్నారు.



# అటవీశాఖ అధికారుల అక్రమాలపై.. మల్లన్న భక్తులు ఆగ్రహం..!

: ప్రతి 30కి.మీటర్లకు ఒకచోట ఫారెస్టు చెక్‌పోస్టులు
: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు ఉన్నాయా...?
: నాగార్జునసాగర్ - శ్రీశైలం అభయారణ్యంలో రెండు డివిజనల మధ్య విభజన జరిగిందా
: భక్తుల మనోభావాలు కాపాడుకున్న ఎంఎల్ఏ బుడ్డాపై అటవీశాఖ తప్పుడు ఆరోపణలు
: వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం ప్లాస్టిక్ పధార్థాల నిషేదం ఎక్కడా





**ఆత్మకూరు, ఆగష్టు23, ప్రభాతవార్త:** శ్రీశైలం - నాగార్జున సాగర్ పెద్దపులుల అభయారణ్యం పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు ఉన్నాయో లేదో తెలియదు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల దగ్గర నుంచి అటవీశాఖ అధికారులు నిలువు దోపిడి చేస్తున్న తీరుపై మల్లన్న స్వామి శివభక్తులు ఆశాఖపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి అటవీ డివిజన్‌ల పరిధిలో నెలకొన్న రేంజ్‌ల విభజన కొనసాగిందా ఈ విభజనకు ముందుకు కేంద్రం, రాష్ట్రం ఏవైన జివో నెంబరులు విడుదల చేశారా. ఏ ప్రభుత్వంలో అనుమతులు వచ్చాయి ప్రతి 30కి.మీటర్లకు ఒక చోట అటవీశాఖ అధికారులు తనీఖీల పేరుతో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసుకోని చివరకు వాటినే ఆదాయ వనరులుగా మలుచుకోని భక్తుల మనోబావాలు దెబ్బతిస్తున్న అటవీశాఖ అధికారుల తీరుపై శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి పెద్దఎత్తున్న ఫిర్యాదుల వెల్లువ రావడంపై అకశ్మిక తనీఖీ చేపట్టే క్రమంలో చెక్‌పోస్టు దగ్గర శివభక్తులను అనుమతించకుండా వరుసగా నిలబెట్టడంపై అటవీశాఖ అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేసిన విషయం అందరికి తెలిసిందే. అయితే శ్రీశైలం దేవస్థానం చుట్టు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసుకోని అటవీశాఖ చేస్తున్న అక్రమ వసులపై ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకనే నాదుడే కరువైయారని చెప్పవచ్చు. తిరుమల తిరుపతి తరహాలో శ్రీశైలం పుణ్యక్షేత్రం అభివృద్ధి చేయాలనే లక్ష్య సాదనతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తొంది. చుట్టు నల్లమల అడవులు ఉన్నప్పటికి పర్యావరణం ప్లాస్టిక్ పెద్దపులి సంరక్షణ పేరులతో ప్రజాధనం అక్రమ వసూలకు పాల్పడుతున్న అటవీశాఖ అధికారుల పనితీరుపై మల్లన్న స్వామి భక్తాదులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల క్షేమం కోసం నియోజకవర్గంలో పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేయాలనే ఆశయంతో ముందుకు వెళ్తున్న ఎంఎల్ఏ బుద్దా రాజశేఖరరెడ్డి పై అటవీశాఖ అధికారులు అడుగడుగున అడ్డు పడుతున్నారని భక్తులు విమర్శిస్తున్నారు.

**ఎన్ఎస్‌టిఆర్ టైగర్ వైల్డ్‌లైఫ్ అధిపతి ఎవరు...?**

నాగార్జునసాగర్ టైగర్ రిజర్వుకు వైల్డ్ లైఫ్ అధిపతిగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోదిగా ఉంటూ వన్యప్రానుల సంరక్షణపై అటవీశాఖ అధికారులు విధి నిర్వహణ చేపట్టాల్సి ఉంది. అయితే దేశ ప్రధాని వైల్డ్ లైఫ్ టైగర్ చైర్మన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేత చెక్‌పోస్టులకు జీవో ద్వారా అనుమతులు ఉన్నాయా..? ఎపి గవర్నమెంట్ జిఓ ద్వారా విడుదల చేసిన జిఓ నిజమైతే డిఫారెస్టు చేసి పేదలకు ఇళ్ళపట్టాలు మంజూరు చేయవచ్చు. అటవీశాఖ కేంద్రం పరిధిలోకి వస్తుందా లేక రాష్ట్ర పరిధిలోకి వస్తుందా అనే విషయం సామాన్య ప్రజలకు ఇప్పటి వరకు తెలియదు. కొన్ని చట్టాలు కేంద్రాని మరి కొన్ని చట్టాలు రాష్ట్రావి అటవీశాఖను కేంద్ర అధినంలో ఉంచుకోవచ్చు కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్వో, ఎఫ్ఆర్ చట్టం 2006లో కేంద్రం ఏర్పాటు చేశారు. కానీ

• వివరాలు 2లో

## ఘనంగా ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

**: కోలాటంలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ**



**ప్యాపిలి ఆగస్టు23ప్రభాతవార్త:** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏనుగుమర్రి గ్రామంలో శని వారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ముగిశాయి. శ్రీ కృష్ణ భగవానుని ప్రతిమను గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో రామా లయం గుడి దగ్గర వేదికపై కొలువు తీరిన స్వామికి జ్ఞాన రీత్యా నిత్య పూజలు , భగవద్గీత శ్లోక పారాయణం చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొని స్వామికి పూజలు నిర్వహించి భక్తులతో కలసి కోలాటం వేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కృష్ణ, అంజి, లక్ష్మినారాయణరెడ్డి, సుధాకర్,రమేష్, సురేష్, అంజి, శివ, ప్రబోధ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## జిఎన్ఎమ్ పరీక్షా.. కేంద్రాల తనిఖీ

**: సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,**



**కర్నూలు హాస్పిటల్ ఆగస్టు 23 ప్రభాతవార్త :** కర్నూలు వైద్య కళాశాలలో జరుగుతున్న జనరల్ నర్సింగ్ మిడ్వైఫరీ(జీఎన్ఎం) సప్లిమెంటరీ పరీక్షలు రాస్తున్న నర్సింగ్ విద్యార్థినులు పరీక్షలు జరుగు తున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శి ంచారు. అనంతరం అక్కడ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అభ్యర్థుల హాజరు వివరాలు, పరీక్ష నిర్వహణ తీరు, చేపట్టిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచలు, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. మాస్ కాపీ జరగకుండా, పకడ్బందీగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్ గా ఆసుపత్రి ఇన్చార్జి సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, ఎగ్జామినర్లుగా డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ శివబాల మరియు ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు, కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటరమణ, జిఎన్ఎమ్ ప్రిన్సిపల్, వినోదిని, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో ఆడబిడ్డల జీవితాలలో వెలుగు

**– భారీగా తరలి వచ్చిన మహిళలు**



**నందికొట్కూరు,ఆగష్టు 23,ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అమలు అవుతున్న సూపర్ సిక్స్ పథకాలతో ఆడబిడ్డల జీవితాలలో వెలుగు అని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. శనివారం స్థానిక ఎన్ఎస్ ఫంక్షన్ హాలులో జరిగిన స్త్రీ శక్తి పథకం కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు రిజర్వేషన్లు, ఆస్తిలో సమానహక్కు,బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన మహానీయుడని, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాడని మహిళలు ఆయన అండగా నిలవాలన్నారు. అర్హులైన వారి పించన్లు తొలగిస్తున్నారని వైకాపా చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని, రాష్ట్రంలో అర్హులైన ఒక్కరికి కూడా అన్యాయం జరగదని, పూర్తి స్థాయిలో విచారణ చేసి పించన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల ఆదుకుంటుందని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు విద్య ఎంతో అవసరమని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, సి.ఎం.చంద్రబాబు నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటు పడుతున్నారని ఆయన తెలిపారు.అనంతరం స్వయం సహాయక సంఘాల 1680 సంఘ సభ్యులకు రూ.14.55 కోట్ల చెక్కును సభ్యులకు అందజేశారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు దేవళ్ళ మురళీ,మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, బిజెపి ఇన్‌చార్జ్ చల్లా దామోదర్‌రెడ్డి, జనసేన నాయకులు నల్లమల రవికుమార్, కౌన్సిలర్ మొల్ల జాకీర్‌హుస్సేన్, సహకార సంఘం చైర్మన్ ముర్తుజావలి, ఆర్టీసీ డిపో శశిభూషణ్, మిడుతూరు మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, పగిడ్యాల మడల కన్వీనర్ పలుచాని మహేశ్వరెడ్డి, టిడిపి నాయకులు దేశెట్టిశ్రీను,వేణుగోపాల్, టిడిపి మహిళా నాయకురాలు మీనాక్షి,ప్రసన్న, డా.వనజ, వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పనితీరు మెరుగుపడకపోతే.. కఠిన చర్యలు

: ఆస్తి పన్ను మదింపులో పొరపాట్లు జరిగితే ఉపేక్ష ఉండదు ..
: మొండి బకాయిలను వెంటనే రాబట్టాలి
: రెవెన్యూ సిబ్బందికి కమిషనర్ హెచ్చరిక..



**కర్నూలు ఆగస్టు 23 ప్రభాతవార్త :** రోజురోజుకు పనితీరు మెరుగుపరుచుకుని, మార్పు కనబడేలా చేయాలని కమిషనర్ పి. విశ్వనాథ్ సూచించారు. అలా జరగకపోతే కఠిన చర్యలు తప్పవని, క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ఎక్కడైనా తప్పులు కనబడితే ఉపేక్షించబోమని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. శనివారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌కి ఆదాయం పెంచుకునేందుకు ఆస్తి పన్ను మదింపు కీలకమని, అందులో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో తాను పర్యటించినప్పుడు అవకతవకలు కనబడితే వివరణలు అడగకుండా నేరుగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆస్తి పన్ను, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల లీజుల మొండి బకాయిలను వెంటనే రాబట్టాలని, వినకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిమాండ్లకు తగ్గట్టు పన్ను వసూళ్లు జరగకపోతే, రెండు మూడు సార్లు నోటీసులు ఇచ్చిన తర్వాత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి ఎఫ్ఆర్‌యస్ వేయడం తప్పనిసరి, ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, వాజిద్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనలో శిక్షణ

**కర్నూలు విద్య, ఆగష్టు 23, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా డిఎస్సీ ఎంపిక ప్రక్రియలో భాగంగా నియమించిన విద్యాధికారులకు, ప్రధానోపాధాయు లకు డిప్యూటీ తహశీల్దార్‌లకు డేటా ఎంట్రీ అపరేటర్లతో కూడిన బృందాలకు శిక్షణ ఇచ్చారు. ఈశిక్షణ కర్నూలు కలెక్టర్ ప్రాంగణంలో ఉన్న సునయన అడిటోరియం నందు జరిగింది. ఈశిక్షణలో విద్యాశాఖ రాష్ట్ర సంయుక్త సంచాలకులు అబ్రహం, ప్రాంతీయ సంచాలకు కె సామ్యూల్ అన్‌లైన్‌లో హాజరయి డిఎస్సీ సర్టిఫికెట్స్ పరిశీలినకు సంబంధించి అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. సర్టిఫికెట్ల పరిశీలనలో భాగంగా ఏఏ అంశాలపై ఎలా క్షుణ్ణంగా పరిశీలించాలనే అంశాలపై అధికారులు వివరించారు. ఏ చిన్న అనుమానం వచ్చిన అధికారులు సంప్రదించాలన్నారు. ఈసమావేశంలో ఎస్ శామ్యూల్ పాల్, డిఈఓ జనార్ధన్‌రెడ్డి, కర్నూలు జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ సంచాలకులు సాంఘీక సంక్షేమశాఖ సంచాలకు హాజరయి సూచనలు ఇచ్చారు.

# గోవిందా..గోవిందా..!



**– వైభవంగా శ్రీగుంటి రంగస్వామి రథోత్సవం**
**– వేలాధిగా తరలివచ్చిన భక్తులు**



ఎమ్మిగనూరు క్రైం, 23 ఆగస్టు ప్రభాతవార్త: గోవిందా..గోవిందా..మము చల్లంగ బ్రోవుమయ్యా.. శ్రీగుంటి రంగస్వామి అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నామస్మరణంతో శ్రీగుంటి రంగస్వామి రథోత్సవం ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీ యందు అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ గుంటిరంగ స్వామి మహా రథోత్సవ కార్యమానికి ముందు తేరుబజారులో వెలసిన శ్రీనీలకంఠేశ్వర స్వామి విగ్రహలను పల్లకిలో తీసుకువచ్చి వెంకటాపురం దేవాలయంలో వెలసిన శ్రీగుంటి రంగస్వామి విగ్రహలను రథోత్సవంలో కూర్చోపెట్టి వేద పండితుల మంత్రోచ్ఛారణ..మంగళవాయిద్యాల నడుమ సాగిన శ్రీగుంటి రంగస్వామి రథోత్సవం భక్తజన సంద్రంగా మారింది. వేలాధి మంది భక్తుల హర్షధ్వానాల మధ్య జాతర సంబరం అంబరాన్నంటింది. సాయంత్రం 6 గంటలకు మొదలైన రథోత్సవంలో దాదాపు వేలల్లో భక్తులు పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో కొలువైన శ్రీగుంటి రంగస్వామికి పురోహితులు విశిష్ట పూజలు నిర్వహించారు. భక్తజనుల మధ్య గోవిందా స్మరణములతో రథం కన్నులపండువగా ముందుకు కదిలింది. రథం లాగి స్వామి కృపకు పాత్రులయ్యేందుకు భక్తులు పోటీ పడ్డారు. రథోత్సవం శివాలయం వరకు చేరుకోగానే స్వామికి విశేష పూజలు నిర్వహించి, అనంతరం రథాన్ని తిరిగి యథాస్థానానికి చేర్చారు. ఉత్సవాలను తిలకించేందుకు ఎమ్మిగనూరు పట్టణ ప్రజలే కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తరలిరావడంతో వెంకటాపురం కాలనీ కిక్కిరిసి పోయింది. అంతేకాకుండా ఆలయ ఆర్చకులు విశేష పూజలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి. రథోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందో బస్తు నిర్వహించారు.

## మహిళా జైలు ఆకస్మిక తనిఖీ

**కర్నూలు ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు,జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మహిళ కారాగారామును ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని



నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఖైదిలకు జైలు అధికారుల నుంచి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మహిళా ఖైదిలను అడిగి తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ న్యాయ వాది సులోచన మరియు ఖైదీలు పాల్గొన్నారు.







# రైతులకు అధిక ధరలకు యూరియ ఎరువులను అమ్మితే కఠిన చర్యలు

**: తహసిల్దార్ నిజాముద్దీన్, ఏవో ఆనంద్ లోక్‌దళ్**

**హోళగుంద, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
మండలంలోని రైతులకు అధిక ధరలకు యూరియ ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ నిజాముద్దీన్, ఏవో ఆనంద్ లోక్ దళ్ ఏవో ఆనంద్ లోక్ దళ్ అన్నారు ఈ సందర్భంగా శనివారం హోళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి రైతు సేవా కేంద్రల పరిధిలో మండల తహసిల్దార్ నిజాముద్దీన్, ఏవో ఆనంద్ లోకదళ్ అధ్వర్యంలో గ్రామ రైతులకు 280 బ్యాగుల యూరియాను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామంలోని ప్రతి రైతుకు ఎకరాకు ఒక సంచి, 2 ఎకరాలకు 2 సంచుల ప్రకారం పంపిణీ చేపట్టారు.ఒక రైతుకు గరిష్టంగా 3 సంచులకు మించి యూరియా పంపిణీ చేయరాదని నిర్దేశించారు. అదేవిధంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి ఆగస్టు 23 వరకు



మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా 461 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా 547 మెట్రిక్ టన్నులు మొత్తం 1008 మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం వారి నిబంధనలకు లోబడి ఇప్పటి వరకు ప్రైవేట్ డీలర్లకు, రైతు సేవ కేంద్రాలకు వచ్చిన యూరియాను రైతులకు పంపిణీ చెయడం జరిగిందని అన్నారు.ఇంకా రైతులకు కావలసిన యూరియా కోసం మండలులో ఉండే అన్ని రైతు సేవ కేంద్రాలకు కలిపి 270 మెట్రిక్ టన్నుల యూరియా కొరకు ఇండెట్ పెట్టడం జరిగిందని తెలిపారు.యూరియా రైతు సేవ కేంద్రాలకు వచ్చిన వెంటనే రైతు సేవ కేంద్రాల వారిగా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం హోళగుంద మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ దుకాణాలను, వారికి సంబంధించిన గోడౌన్లను తహసిల్దార్ నిజాముద్దీన్,ఏవో ఆనంద్ లోక్ దళ్ ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఎరులను అధిక ధరకు విక్రయించరాదని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రహ్లాద, వి ఏ ఏ విరూపాక్షి పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారుల అక్రమాలపై.. మల్లన్న భక్తులు అగ్రహాం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దీని వలన గిరిజనులకు, హరిజనులకు వరిగింది ఏమిలేదు. ఎన్ఎస్‌టిఆర్‌లో ఏ అటవీ అధికారి కూడా సిపారసు చేసిన దాఖలు లేవు. ఐటిడిఏ అధికారులు, లేక రెవెన్యూ అధికారులు ఈ విషయాన్ని అడుగుతే చెప్పమనండి దీంతో ఉపయోగం లేదు. శ్రీశైలం రేంజ్ పరిధిలో మార్కాపురం డివిజన్‌కు సంబందించిన నెక్కంటి రేంజ్ ఏర్పాటు ఏమిటి అని ప్రజలు ఆశాఖను ప్రశ్నిస్తున్నారు. ఇష్టకామేశ్వరి టికెట్ కౌంటర్ పేరుతో భక్తుల నుంచి అధిక వసూలకు పాల్పడుతున్న అటవీశాఖ అధికారులకు ఇదే నిదర్శనం, దీనికి ఎపి, కేంద్ర గవర్నమెంట్‌ల జీవో ఉందా.. ఇష్టకామేశ్వరి మార్కాపురం డివిజన్‌లో ఉన్నంత మాత్రనా నేరుగా మరో రేంజ్ ఏర్పాటు చేయడానికి అనుమతులు ఏ ప్రభుత్వంలో ఎవరు ఇచ్చారు అనే విషయం తెలియాల్సి ఉంది. కేవలం శ్రీశైలం శిఖరంపైన ఏర్పాటు చేయడం చట్ట విరుద్దమని భక్తులు, ప్రజలు విమర్శలు చేస్తున్నారు. వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం ప్లాస్టిక్ పధార్ధాలు నిషేదం అని ఎక్కడా ఉందో చూపించండి.. వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారంగా ప్లాస్టిక్ పధార్ధాలు నిషేదం అని ఎక్కడా ఉందో అటవీశాఖ అధికారులు చూపిస్తారా అంటూ శివస్వామి భక్తులు, ప్రజా సంఘాల నాయకులు ఆశాఖ అధికారులపై సవాల్ విసురుతున్నారు. ఆ పదార్ధాలను తొలగించడానికి రోజు వారి కూలీలను ఎక్కువ సంఖ్యలో పెట్టి పని చేయించడం జరిగేది. ఉన్న కూలీలను, మహిళలను తొలగించి వారికి ఉపాధి లేకుండా చేయడమే అమానుష చర్య కాదా శాఖలో కమిటి, సబ్ కమిటిల పేరుతో చర్యలు తీసుకోవడం వెనుకా వైల్డ్‌లైఫ్‌లో పారెస్టు అధికారుల తీరుపై ప్రజా ధనం దోచుకోవడం అనేది ఒక ప్లాన్ వీటిన్నంటిని దృష్టిలో ఉంచుకోని ప్రజల క్షేమం కాపాడే విదంగా ఆ శాఖ అధికారులపై ఒంటరి పోరాటం కొనసాగించేందుకు ఒక అడుగు ముందుకు వేశారు. దీని జీర్ణించుకోలేని కొందరు ప్రతిపక్షలు, ఆ శాఖ అధికారులు తప్పుడు ఆరోపణలు చేస్తూ ముందుకు వెళ్తూన్నారు. కమిటిలను రద్దు, ప్లాస్టిక్ నిషేదం చేయాలని అభిప్రాయ పడుతున్నారు.

**పెద్దపులుల అభయారణ్యంలో ఈకో అభివృది కమిటీలతో కోట్ల రూపాయాలు స్వాహా...**

అటవీశాఖలో జరిగే ప్రతి రూపాయికి ఆడిటింగ్ ద్వారా ఉన్నతాధికారులకు లెక్క చెప్పాల్సి ఉంది. అయితే ఇదే శాఖలో కొన్ని అడ్డదారులో ఆదాయ వనరులు సమకూర్చుకున్న ప్రజాధనం చెక్‌పోస్టుల పేరుతో కోట్లాది రూపాయాలు కోలకోడుతున్న విషయం కొందరు అధికారులకు తెలిసిందే. పెద్దపులుల అభయారణ్యంలో ఈకో అభివృద్ధి కమీటీలను పెట్టి అటవీశాఖ అధికారులు కోట్ల రూపాయాలను ఖర్చు చేసి కేవలం సంతకాలకే పరిమితం చేయడం వలన కమిటిలకు కూలి, అధికారులకు పర్సెంటెజ్ తీసుకోవడం నిజం కాదా..! ఈ అవినీతిపై ఎన్ని ఫిర్యాదులు చేసిన బుక్కదాఖలే అధికారులు కోట్ల రూపాయాలు స్వాహ చేసిన్నట్లు నిరూపణ కాబడినా మౌనం పాటించి ఉండడం వెనుక ఉన్నతాధికారుల స్వాహా ఎందుకు కాకూడదు. గుడ్డి సంతకాలు పెట్టి సిబ్బందిని ఇరికించే రీతిలో చట్టం ఉంది. ప్రజా ధనం ఉన్నతాధికారులు బాద్యులు కారా అటవీశాఖలో చెక్‌పోస్టుల పేరుతో మల్లన్న భక్తులను దోపిడిలకు పాల్పడుతున్న అధికారులపై చట్టాలను దృష్టిలో ఉంచుకోని అటవీశాక అధికారులు శ్రీశైలం భక్తుల మనోవాలను కాపాడే విదంగా 24గంటలు అనుమతులు ఇస్తారా లేక ఈ శాఖ అధికారులు సృష్టించుకున్న చట్టాలను దృష్టిలో ఉంచుకోని శివస్వామి భక్తులను రోడ్లమీద ఉంచుతారా అనే విషయాని వేచి చూద్దాం.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుని విగ్రహాలు

**బనగానపల్లె, ఆగష్టు 23, ప్రభాతవార్తః**



పర్యావరణ పరిరక్షణకు భక్తులు మట్టి వినాయకుని విగ్రహాల ప్రతిష్టించుకోవాలని వృక్షశాస్త్ర అధ్యాపకురాలు వసుంధర తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు వాడడంపై కలిగే ప్రయోజనాలను ప్రదర్శన ద్వారా వివరించారు. మొదటిగా విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయకుని ప్రదర్శన, ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత ప్రారంభించి మట్టి వినాయకుని యొక్క విశిష్టతను పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు వినాయకుని పూజలో ఉపయోగించే 21 రకాల మొక్కల వాటి ఔషద ప్రాముఖ్యత గురించి విద్యార్థులు వివరించారు. వీటిని ప్రదర్శించిన విద్యార్థులకు వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డా.వసుంధర. ప్రిన్సిపాల్ లలిత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. డాక్టర్ వసుంధర మాట్లాడుతూ ఇప్పుడున్న సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మట్టితో కూడిన వినాయకున్ని తయారుచేసుకొని పూజిస్తే పర్యావరణం బాగుంటుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ మహమ్మద్ గౌస్, డాక్టర్ బడేసాహేబ్, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టరు నీతమ్మ, రవికుమార్, కౌసల్యదేవి, వరలక్ష్మీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు సరుకులు పంపిణి

**ఆస్పరి, ఆగష్టు 23, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని చిగలి గ్రామంలో నీటి కుంటలో పడి మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్టిటి ఆధ్వర్యంలో వి.బసనేపల్లి కమిటీ తరుపున నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఆర్డిటి పత్తికొండ ఏపీసి ధనుంజయ, సి.ఓ.దుర్గప్రసాద్ మాట్లాడుతు ఈ నెల 20వ తేదీ చిగలి గ్రామంలో 5వ తరగతి చదువుతున్న ఆరు మంది విద్యార్థులు నీటికుంటలో పడి



మృతి చెందడం చాలా భాధాకరమని, ఆర్డిటి ఆధ్వర్యంలో వి.బసినేపల్లి కమిటీ మెంబర్స్ గ్రామ స్వరాజ్ నిధి సహాయంతో ఆరు కుటుంబాలకు 25 కేజీల బియ్యం, ఇతర వంట సరుకులు అందజేసి వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్డిటి కమిటీ మెంబర్స్ కౌన్సిలర్స్ లక్ష్మిదదేవి, బసినేపల్లి కమిటీ టీం సభ్యులు ప్రతాప్, గంగన్న, గురుబసి, రాధా, శాంతి, చిట్టిబాబు, స్తానికులు శ్రీనువాసులు, లక్ష్మి, పద్మమ్మ, వెంకటరాముడు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదుతో బాధితా కుటుంబాలకు అండ

**– ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకోవాలి – టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప**

**దేవనకొండ, ఆగస్టు23, ప్రభాతవార్త;**



టీడీపీ సభ్యత్వ నమోదుతో బాధితా కుటుంబాలకు అండ అని టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప పేర్కొన్నారు. మండలంలోని కరిడికొండ గ్రామానికి చెందిన మాదిగ వెంకటేష్, కె.వెంకటాపురం గ్రామానికి చెందిన తలారి గోకారీలు గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. శనివారం దేవనకొండ మండల టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్పల ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రవేశపెట్టిన కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవడంతో రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ప్రమాదబీమా ఒక్కొక్కరికి రూ.5 లక్షలు అందింది. ఇందులో భాగంగా మాదిగ వెంకటేష్ భార్య గౌతమి ఖాతాలో, తలారి గోకారి భార్య హరిత ఖాతాలో రూ.5 లక్షలు చొప్పున జమ అయ్యాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడికి, మంత్రి నారా లోకేష్‌కు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు, మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు ఉచ్చీరప్పలకు బాధితా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని, ఆపద సమయాల్లో కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు. పేదల సంక్షేమం కోసం పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, శాంతికుమార్, నాగరాజుగౌడ్, దేవేంద్రగౌడ్, కరిడికొండ సర్పంచ్ హనుమంతు, గుడిమిరాళ్ల సర్పంచ్ శేషిరెడ్డి పాల్గొన్నారు..

## వినాయకచవితి వేడుకలకు డిజెలకు అనుమతులు లేవు

**– వెల్దుర్తి ఎస్సై జి.అశోక్**

**వెల్దుర్తి, ఆగస్టు 23, ప్రభాతవార్త :**
వినాయకచవితి వేడుకలకు డిజెలకు అనుమతులు లేవని వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ అన్నారు. వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం ఉత్సవకమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎస్సై అశోక్ మాట్లాడుతూ వినాయక మండపాల వద్దకు



విగ్రహాలు తీసుకొనివచ్చే సమయంలో కూర్చోబెట్టేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.విద్యుత్‌తీగలు ఉన్న చోట చాలా జాగ్ర త్తగా తీసుకెళ్లాలన్నారు. నిమజ్జనం రోజు మధ్యాహ్నం 1గంటకే విగ్రహాలను పూజాకార్యక్రమాల అనంతరం కదిలించి సాయంకాలం 6గంటల లోపు నిమజ్జనం చేసుకోవాలని ఇందుకు అందరు సహాకరించాలన్నారు.మండపాల వద్ద భక్తిపాటలు, భజనలు చేసుకోవచ్చన్నారు. ఆకతాయిలు అల్లర్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాల నిఘా ఉంచామన్నారు. మీరు మహిళభక్తులకు ఇబ్బందులు కలిగిస్తే కేసులు తప్పవన్నారు. ట్రైనీ ఎస్సై వి.విద్యశ్రీ, ఏఎస్సై శివరామిరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్స్, పోలీస్‌సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

**కొత్తపల్లె, ఆగష్టు 23, ప్రభాతవార్తః**
ప్రతిఒక్కరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని తహాశీల్దార్ ఉమా రాణి, డిప్యూటి ఎంపీడిఓ సుబ్బారావులు సూచించారు. శనివారం మండల కే ంద్రంలో తహాశీల్దార్ దుద్యాలలో డిప్యూటి ఎంపీడిఓ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ ్చంధ్ర





కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రతపై ర్యాలీలు మానవహారం ఏర్పడి అవగాహన కార్య క్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మనమందరం కలిసి కట్టుగా వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించినప్పుడు ఆరోగ్యమైన జీవనం గడవపవచ్చన్నారు. తడిచెత్త, పొడిచెత్తలను వేరుచేసి స్వచ్ఛభారత్ కార్మికులు వచ్చినప్పుడు బండ్లలోవేసి ఎస్‌డబ్లుపీసీ షేడ్‌లకు తరలించేందుకు సహకరించాలన్నారు. ఇంటి సమీపంలో నీరు నిల్వకుండా మురికి కుంటలు లేకుండా చూసుకోవా లన్నారు. దీంతోపాటు మండలం లోని అన్నిగ్రామ పంచాయితీల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించామన్నారు. పంచాయితీ కార్యదర్శులు, వైద్యఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలీ

**పత్తికొండ,ఆగష్టు 23,ప్రభాతవార్త:**
పట్టణంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడో శనివారం సెలవు దినం కారణంగా నాలుగో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ దీపిక ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ



నుండి నాలుగు స్థంభాల వరకు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. పోలీసు స్టేషన్ వద్ద మొక్కలు నాటారు. ఆర్డీవో భరత్, ఎంపిడివో, ఈవోఆర్డీ నరసింహులు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామళ్లకోటలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**– ఈ కార్యక్రమానికి హాజరుకాని పిహెచ్‌సి వైద్యులు, హెల్త్‌సూపర్‌వైజర్..**

**వారికి సమాచారం అందిందో లేదో..?**

**వెల్దుర్తి, ఆగష్టు 23, ప్రభాతవార్త :**
మండలంలోని రామళ్లకోట గ్రామసర్పంచ్ నిర్మల అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎంపిడిఓ సుహాసినమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్, ఏపిఓ లక్ష్మన్న, ఆర్‌డబ్ల్యూయస్ ఏఇ మునెయ్య, గ్రామపెద్దలు మాధవస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక,



ఆరోగ్యసిబ్బంది, ఆశా, అంగన్‌వాడీకార్యకర్తలు హాజరై ర్యాలీ చేశారు.ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం నిర్వహించాల్సిన ఈ కార్యక్రమం సెలవుకారణంగా 4వ శనివారం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. పచ్చదనంలో భాగంగా వారు మొక్కలు నాటారు. గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్యపనులను వారు పరిశీలించారు. అయితే ఈ కార్యక్రమానికి పిహెచ్‌సి వైద్యులు, హెల్త్ సూపర్‌వైజర్‌లు రాకపోవడం విచారకరం. వారికి సమాచారం ఇచ్చారో లేదో సంబంధిత అధికారులకే తెలియాలి.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ అంటే ఇదేనా..?

**--వెల్దుర్తి ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయాల కాంపౌండ్ చుట్టూ చెత్తచెదారం,గడ్డిమొక్కలు,పిచ్చిమొక్కలు ఉన్న వైనం...**

**వెల్దుర్తి, ఆగష్టు 23, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని వెల్దుర్తి ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాల కాంపౌండ్ చుట్టూ, రెండు కార్యాలయాల మధ్యలో చెత్త చెదారం, గడ్డిమొక్కలు, పిచ్చిమొక్కలు ఉన్న వైనం కార్యాలయాలకు వెళ్లిన ప్రజలకు ఆ దృశ్యాలు కనిపిస్తుంటాయి. ఎంపిడిఓ కార్యా లయం ఆవరణలో ఉన్న దయాస్,బాలికల ఉన్నత పాఠశాల కాంపౌండ్ మధ్యలో ఎంపిపి కార్యా



లయంకు ఆనుకొని ఈ చెత్తచెదారం కనిపిస్తుంది.ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి చేస్తుంటారు.స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ అంటే ఇదేనా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇలా ఎందుకు పారిశుద్ధ్యపనులు చేయడం లేదో సంబంధిత అధికారులకే తెలియాలి.వాళ్లు నిత్యం వచ్చే కార్యాలయాల చుట్టూ ఇలా ఉంటే ఇక మండలంలోని గ్రామాలలోని వీధుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో సంబంధిత అధికారులే గ్రహించాలి.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

**కొత్తపల్లె, ఆగష్టు 23, ప్రభాతవార్తః**



వినియోగదారులకు, వ్యవసాయానిక నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రధాన లక్ష్యమని విద్యుత్‌శాఖ ఎస్ఈ సుధాకర్ అన్నారు. ఆయన శనివారం మండల పరిధిలోని గోకవరం సబ్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన 8 మెగా వాట్స్ ట్రాన్స్‌ఫారం ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వినియోగదారులకు, వ్యవసాయానికి దాదాపు రూ.1.10 కోట్లతో 8 మెగావాట్స్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామన్నారు. గతంలో 5 మెగా వాట్స్ ట్రాన్స్‌ఫార్మర్ లో ఓల్టేజ్ సమస్యకారణంగా 8 మెగావాట్స్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామని గోకవరం సబ్‌స్టేషన్‌పరిధిలో ఉన్న 19 గ్రామాలకు లోఓల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్‌సమస్య తలెత్తకుండా రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోని విద్యుత్‌శాఖకు సహరించాలన్నారు. అనుమతులు లేకుండా విద్యుత్ వాడరాదని అలా చేస్తే కేసు నమోదుచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్టీ ఈఈ శ్రీరాములు, ఎమ్మార్టీ డిఈఈ బురులింగాచారి, ఆపరేషన్ ఈ జయశంకర్, డిఈఈ రామసుబ్రమణ్యం, ఏఈ అబ్దుల్ అబిద్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## 11 గ్రామాల్లో స్వామిత్వ సర్వే

**– గడిగరేవుల గ్రామంలో సర్వే చేపట్టిన అధికారులు**

**గడివేముల, ఆగస్టు23, ప్రభాతవార్త;**
మండలంలోని గడిగరేవుల గ్రామంలో స్వామిత్వ సర్వే కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శివారెడ్డి, జీఎం ఇండ్రస్ట్రీస్ మహబూబ్‌బాషు, ఎంపీడీఓ ఎన్‌సీహెచ్ వాసుదేవగుప్తా, డిప్యూటీ ఎంపీడీఓ మహీధర్‌రెడ్డి, గడిగరేవుల సర్పంచ్ బి.ఎస్.రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. వారు



మాట్లాడుతూ మండలంలోని 11 గ్రామాల్లో స్వామిత్వ సర్వే ప్రారంభమయ్యిందన్నారు. గ్రామస్తులు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి ఆస్తి పత్రాలు అందజేయబడతాయన్నారు. వీటి ద్వారా ఆస్తిని సులభంగా అమ్మకం చేయడం, బ్యాంకు రుణాల కోసం మర్టగేజ్ పెట్టుకోవడం వంటి సౌకర్యం కలుగుతుందన్నారు. అలాగే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర మాన్సూన్ హైజీన్ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన గురించి గ్రామస్తులకు వివరించారు. సౌరశక్తి ఆధారిత గృహ విద్యుత్ పథకం ద్వారా ప్రజలు లబ్ధి పొందాలని సూచించారు.

## ఉరుకుంద ఈరన్నస్వామివారి శాశ్వత అన్నదానానికి విరాళం

**కౌతాళం, ఆగస్టు23, ప్రభాతవార్త;**
మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామివారి శాశ్వత అన్నదానానికి శనివారం సుంకేసుల గ్రామానికి చెందిన భక్తులు కురువ చిన్నరంగన్న రూ.50,005 విరాళంగా అందించారు. వారికి దేవస్థానం వారు స్వామివారి శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదం బాండ్ పేపర్ ఇచ్చి దర్శనం కల్పించారు. భక్తుడు కురువ చిన్నరంగన్న మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి మున్ముందు కూడా తనవంతుగా సహకారం అందిస్తానని తెలిపారు. ఆలయ ముఖ్య అర్చకులు జె.శివకుమార్‌స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



## ఒకే కుటుంబంలో మెరిసిన తారలు

**నందికొట్కూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని అల్లూరు గ్రామానికి చెందిన ఆర్టీసి డ్రైవర్ ఎం.నాగరాజు, నాగమణి దంపతుల కుమార్తెలు ఇద్దరు డిఎస్సీలో విజయం సాధించారు. పెద్ద కుమార్తె ఎం. రేచల ఎస్‌జిటిలో 84.83941 మార్కులతో డిస్ట్రిక్ 275వ ర్యాంక్ సాధించింది. చిన్న కుమార్తె ఎం.హారిత స్కూల్ అసిసె ంట్ మ్యాథ్స్‌లో 81.55 మార్కులతో డిస్ట్రిక్ 10వ ర్యాంక్ మరియు టిజిటి మ్యాథ ్స్‌లో 78.853





మార్కులతో జోనల్ 7వ ర్యాంక్ సాధించింది. కుమారుడు సాఫ్టవేర్ డెవలపర్ హైదరాబాద్‌లో పని చస్తున్నాడు. ముగ్గురు పిల్లల ప్రతిభతో ఆర్టీసి డ్రైవర్ నాగరాజు కష్టం ఫలించింది. ఒకే కుటుంబంలో ఇద్దరికి డిఎస్సీలో ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని పలువురు అభినందించారు.

## పేద విద్యార్థులకు ఎఫ్ఆర్ హైస్కూల్ ఆర్థిక సాయం అందజేత

**– పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తాం**

**– ఎఫ్ఆర్ హైస్కూల్ హెచ్‌ఎం బి.ఉచ్చీరప్ప, కరస్పాండెంట్ పి.రఘునాథ్**

**దేవనకొండ, ఆగస్టు23, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన దేవనకొండలో పేద కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయి చదువులు చదువుతున్న పేద విద్యార్థులకు ఎఫ్ఆర్ హైస్కూల్ యాజమాన్యం ఆర్థిక సాయం అందించినట్లు హెచ్‌ఎం బి.ఉచ్చీరప్ప, కర స్పాండెంట్ పి.రఘునాథ్ శనివారం తెలిపారు.



దేవనకొండకు చెందిన మల్లికార్జున కుమారుడు రిషికేష్ ఆర్డీటీ ఆర్థిక సాయంతో ఇంటర్మీడియెట్ చైతన్య కళాశాలలో చదివాడని, ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించడంతో విజయవాడలో విట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రీ సీటు వచ్చిందన్నారు. ఫ్రీ సీటు సాధించిన బిల్లేకల్ రిషికేషన్‌ను వారు సన్మానించారు. ఎఫ్ఆర్ హైసూకల్ తరపున రూ.5 వేలు సాయం అందించారు. అలాగే పరశురాం కుమార్తె బయనే పూజిత ఏజీ బీఎస్సీలో సీటు సాధించిందని తెలిపారు. పూజితకు కూడా రూ.5 వేలు ఎఫ్ఆర్ హైస్కూల్ యాజమాన్యం అందించినట్లు చెప్పారు. విద్యార్థుల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామని వారు తలెఇపారు. భవిష్యత్ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్థిక సాయం అందించినందుకు విద్యార్థులు ఎఫ్ఆర్ హైస్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బ్రహ్మగుండంలో ఏకం భజన పూజలు

**– పూజా కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎంపిపిలు బొమ్మనదశరథరామిరెడ్డి దంపతులు,యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్‌తో కుటుంబసభ్యులు..**

**వెల్దుర్తి, ఆగష్టు 23, ప్రభాతవార్త :**
స్థానిక శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలో శ్రావణమాసం శనివారం అమావాస్య సందర ్భంగా ఉదయ ం 6గంటల ప్రారంభమైన ఏకం భజన కార్యక్రమాలు మరుసటి రోజు ఆదివారం ఉదయం 6గంటలకు ముగుస్తుందని 10 బృందాలతో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున ్నట్లు నిర్వాహకులు



తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు గ్రామపెద్దలు మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డిని ఆహ్వానించగా ఆయన కుటుంబసమేతంగా హాజరై స్వామివారికి అభిషేకం, కుంకుమార్చనతో పూజా కార్యక్రమాలు జరిపించి భజనలో పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ నిర్వాహకుల ఆహ్వానం



మేరకు తన కుమారుడుతో కలిసి బ్రహ్మగుండం చేరుకొని స్వామి వారికి అభిషేకం జరిపించి భజనలో పాల్గొన్నారు.ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ పూజలు చేస్తున్నట్లు వారు తెలిపారు.దాతలచే భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన

**రుద్రవరం, ఆగష్టు 23, ప్రభాతవార్త**
పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించినట్లు ఎంపిడిఓ బాగ్యలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర:స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా శాఖలకు చెందిన అధికారులు సిబ్బందితో ర్యాలీ నిర్వహించి పరిసరాల



పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి వాతావరణ సమతుల్యతను కాపాడాలన్నారు. మొక్కలను విరివిగా నాటాలని ఆమె సూచించారు. ఎంపిపి బాలస్వామి, ఆయాశాఖలకు చెందిన అధికారులు, పాల్గొన్నారు.

## పర్యావరణంను పరిరక్షించాల్సిన బాధ్యత అందరి పై ఉంది

**గోనెగండ్ల, ఆగష్టు 23, ప్రభాతవార్త :**
మొక్కలు నాటి వాటిని పెంచి పర్యావరణంను పరిరక్షించుకోవాలసిన ఇవసరం అందరి పై ఉందని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదోని డివిజన్ డెవల్మెంట్ అధికారి బాలకృష్ణారెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో స్వచ్ఛా ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అందులో బాగంగా మాన్సూన్ హైజిన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ,మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలలో పరిశుభ్రత ఆరోగ్యచైతన్యం పెంచాలన్నారు.పరిశుభ్రమైన గ్రామాలు ఆరోగ్యవంతమైన గ్రామాలుగా ఉంటాయన్నారు.అనంతరం గ్రామస్థులచే హ్యాడ్ వాష్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఇన్‌చార్జి ఎంపీడీవో ఆనంతశయన ,సింగిల్ విడో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యలతో వ్యాధులకు దూరం

**చిప్పగిరి, ఆగస్టు, 23, ప్రభాతవార్త :**
సీజనల్ వ్యాధులకు అనుగుణంగా ముందస్తు చర్యలతో వ్యాధులకు దూరం అని చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్, పేర్కొన్నారు. శనివారం ప్రాథమిక పాఠశాలముందు విద్యార్థులతో కలిసి చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు అధ్యక్షతన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అల్లా బకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు భోజన సమయం ముందు చేతులను సబ్బుతో కడుక్కోవడం వల్ల క్రిములను దూరం చేయవచ్చు అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి నిబంధనలు పాటించి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో పారిశుధ్య కార్మికులు పనులను వేగవంతం చేసి కృషి చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి సచివాలయ సిబ్బంది, పారిశుద్య కార్మిక సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**హోళగుంద, ఆగస్టు 23, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్క పండుగలను ప్రశాంత వాతావరణంలో సోదర భావంతో కలిసి మెలిసి జరుపుకువలని డిఎస్పి వెంకటరామయ్య, ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి, హోళగుంద ఎస్ ఐ దిలీప్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న వినాయక చవితి గణేష్ ఉత్సవాల సందర్భంగా హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ పోలీస్ స్టేషన్ ఆవరణ లో గ్రామస్తులతో పీస్ కమిటీ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పత్తికొండ డివిజన్ డిఎస్పి వెంకటరామయ్య, ఆలూరు సిఐ రవి శంకర సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో సోదర భావంతో కలిసిమెలిసి ఆనందంగా



జరుపుకుందామని అన్నారు. వినాయక మండపాలను ఏర్పాటు చేయదలచిన వారు అనుమతి కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవ్.నెట్ అనే వెబ్సైట్ నందు తమ వివరాలు నమోదు చేసి అనుమతి పొందాలని అన్నారు. సోషల్ మీడియా లో వ్యాప్తి చెందే వదంతులను నమ్మవద్దని, సోషల్ మీడియాలో ఇతరులు పోస్ట్ చేసిన సందేశాలను ఉద్దేశించి వ్యతిరేక ధోరణిలో మెసేజ్ లు పెట్టడం చేయకూడదని సూచించారు. ఎవరైనా ఇబ్బందికరంగా పోస్టులు పెడితే పోలీసులకు సమాచారం అందించాలని అలాంటి వారిపై పెట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండపాల దగ్గర ప్రమాదకరంగా మారే విద్యుత్ తీగలకు, లైట్లకు పిల్లలను దూరంగా ఉంచాలని, మండపాల దగ్గర తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. సోదరభావంతో ఇతర మతస్తులను, వారి ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల మనోభావాలకు భంగం కలగకుండా వ్యవహరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో పండగలు చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. హోళగుంద గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాహనాలు నడిపే ప్రతి ఒకకరు రోడ్డు నియమాలు పాటించాలి

**: ఎస్ఐ మహమ్మద్ రఫీ**

**రుద్రవరం, ఆగస్టు 23, ప్రభాతవార్త :**



వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ మహమ్మద్‌రఫీ సూచించారు. శనివారం మండలంలోని నరసాపురం గ్రామంలో నాలుగురోడ్ల కూడలి వద్ద భద్రతపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు డ్రైవింగ్‌లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అలాగే బీమా ఉండాలన్నారు. మైనర్లకు వాహనలు ఇవ్వరాదన్నారు. మైనర్లు వాహనాలు నడపటం, అతివేగంగా నడపటం, మద్యంసేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. హెల్మెట్ ధరించడం, తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసు సిబ్బంది, వాహనదారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## అర్హులైన ఏ ఒక్కరి పింఛనూ రద్దు కాదు

**తుగ్గలి, ఆగస్టు 23, ప్రభాతవార్త :**



దివ్యాంగుల పింఛన్లను పెద్ద సంఖ్యలో తొలగిస్తున్నారంటూ వైసిపి నేతలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని అర్హులైన ఏ ఒక్కరి పింఛను రద్దు కాదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఎస్టీసెల్ జిల్లా నాయకుడు రామ్‌నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలో విలేకర్లతో వారు మాట్లాడుతు వైసిపీ హాయాంలో అడ్డదారిలో సదరన్ సర్టిఫికెట్ తసుకొని పించన్ పొదుతున్న అనర్హుల పింఛన్లే రద్దు అవుతాయని తెలిపారు. ఇటీవ చేసిన సర్వేలో పూర్తి ఆరోగ్యవంతులగా ఉండి వైకల్యం లేకుండా కొందరు పింఛన్ పొందుతున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైందని, దీనిని మళ్ళీ దృవీకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక వైద్య బృందాలను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. అర్హులైన ఏ దివ్యాంగుడుకి పింఛన్ రద్దుకాదని సి.ఎం. చంద్రబాబునాయుడు స్పష్టంగా అధికారులకు జారీ చేశారని, అర్హత ఉండి పొరపాటున పించన్ కోల్పోతే అధికారుల దృష్టికి తీసుకొస్తే పింఛన్ సమస్యను పరిష్కార మార్గం చూపుతామని తెలిపారు. భోగస్ పింఛన్లు తిలగించే క్రమంలో అర్హులకు అర్హులకు అన్యాయం జరగదన్నారు. వైసిపి నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని దివ్యాంగులు నమ్మవద్దని హితువు పలికారు. టిడిపి నాయకులు మైరాముడు, బెస్త కృష్ణయ్య, స్వామినాయక్, బోలా మల్లికార్జున, సతీష్, భీముడు, అక్బర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడులో ఉచిత మెగా వైద్య శిబిరం

**వెలుగోడు, ఆగస్టు 23, ప్రభాతవార్త :**

వెలుగోడు పట్టణంలోని ఎంఎ క్లినిక్ యందు ఉదయానంద హాస్పిటల్స్ నంద్యాల వారి అధ్వర్యంలో అదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న ఎంఎ క్లినిక్ వైద్యులు ఎంఎ అఫ్రిది శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం ఉదయానంద అసుపత్రి 5 వార్షికోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ శిబిరానికి కార్డియాలజీ నిపుణులు డాక్టర్ రామేశ్వరరెడ్డి, అర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ ముఖేష్‌రెడ్డి, అప్తమాలజీ నిపుణులు డాక్టర్ సౌమ్యరెడ్డిలు హాజరౌవుతారన్నారు. శిబిరం యందు బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఈకో, మామోగ్రామ్, క్యాన్సర స్రీన్కింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా అయన కోరారు. పూర్తి వివరాలను 9908694440, 9000682886లలో సంప్రదించవచ్చునన్నారు.

## రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**తుగ్గలి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



రైతుల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని బొందిమడుగుల సర్పంచ్ చౌడప్ప, సర్పంచ్ గౌరవ సలహాదారుడు సలింద్ర ప్రతాప్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు నాయకులు సబ్సిడీ యూరియాను రైతులకు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలనుప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. రైతు విత్తనాలు, ఎరువులు, అన్నదాత సుఖీభవ, రైతుభీమా వంటి పథకాలను అమలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. అందులో భాగంగానే బొందిమడుగుల రైతు సేవా కేంద్రానికి 280 బస్తాల యూరియా రావడం జరిగిందన్నారు. కావలసిన ప్రతి రైతుకు సబ్సిడి ద్వారా రూ.280కే మూడు బస్తాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కనుక ఈ అవకాశాన్ని నల్లగుండ్ల, నుసరాల లింగనేనిదొడ్డి, బొందిమడుగుల రైతులు సద్వినియోగం చేసుకొని రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా బోపితం కావాలని వారు తెలిపారు. ఎల్లగౌడ్, ఎంపిఈవోలు రంగయ్య, నపాగరాజు, హార్టికల్చర్ అధికారి గోపాల్, రైతులు పాల్గొన్నారు.

## ఇంటి ముంగిటనే కాదు మీ వీదులు శుభ్రత మీ బాద్యతనే

**కోవెలకుంట్ల, ఆగస్టు 23, ప్రభాతవార్త :**



మీ ఇంటి శుబ్రతతో పాటు మీ వీదులను శుబ్రంగా ఉంచుకునే బాద్యత మీ అందరిపైన ఉందని మండల స్పెషల్‌అఫీసరు కళ్యాని అన్నారు. స్వచ్ఛఅంద్రా, స్వర్ణఅంద్రా కార్యక్రమము శనివారము ఈఓ ప్రకాశ్ నాయుడు నేతృత్వలలో కోవెలకుంట్ల మేజరు పంచాయితీ లో నిర్వహించారు. మండబల స్పెషల్ అఫీసరు కళ్యాణి, యండిపిఓ వరప్రసాదు, తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి ఏపియం చంద్రశేఖరు, అన్ని శాఖలఅదికారుల పాల్గొన్నారు. గ్రామంలో డ్రైనేజిలోని మురికిని, అలాగే చెత్తను కూడా శుబ్రంగా ఊడ్చారు. మండల స్పెషల్ అదికారి మాట్టాడుతూ మన ఇళ్లోని మాదిరిగనే మన వీదులు మన గ్రామాన్ని శుబ్రంగా ఉంచుకోవాలని పిలుపు నిచ్చారు.

## స్వాతంత్ర సమరయోదులు టంగుటూరి ప్రకాశం పంతులు

**: ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి**

**ఆత్మకూరు, ఆగష్టు23, ప్రభాతవార్త :**



స్వాతంత్ర సమరయోదులు, ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసి టంగుటూరి ప్రకాశం పంతులు అని రాష్ట్ర వైసిపి మైనార్టీ సెల్ కార్యదర్శి, ఆత్మకూరు రైతు సేవ సంఘం గౌరవ అధ్యక్షులు మోమిన్ మునీర బాష, అధ్యక్షులు బైరాపురం రహంతుల్లా, కృషి పండ్ల తోటల సంఘం అధ్యక్షులు బైరాపురం మహబుబ్ బాషాలు అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆత్మకూరు రైతు సేవా సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. వారు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు బ్రిటిష్ సైమన్ కమీషన్‌ను ఎదురొడి పోరాడిన దీశాలి అని ఆంధ్రప్రదేశ్ రాజకీయాలో ప్రముఖంగా వెలుగొందిన వారిలో ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ఒకరని అన్నారు. రైతు సంఘం నాయకులు ముసల మడుగు నబీసాహెబ్, టైగర్‌బాబు, ఇబ్రహీం, షేక్.నబిసా, యూసుఫ్, సబ్బరాయుడు, పాల్గోన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**తుగ్గలి, ఆగష్టు 23, ప్రభాతవార్త:**

తుగ్గలి మండలం జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని కడమకుంట్ల గ్రామ శివార్లలో పేకాట ఆడే స్థారాలపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పట్టుబడిన పేకాటరాయుళ్ళ వద్ద నుండి కొంత నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వినికిడి.

## సీజినల్‌లో ప్రబలే అంటువ్యాధులపై అవగాహన సదస్సు

**నందికొట్కూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త:**





పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్.విభాగం ఆధ్వర్యంలో సీజినల్‌లో ప్రబలే అంటూ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ కే.రంగముని మాట్లాడుతు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, మంచి ఆహారం తీసుకుంటూ రోగ నిరోధక శక్తిని పెంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా తమను తాము కాపాడుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉటుచుకునేలా తమ చుట్టుప్రక్కల వారికి అవగాహన కలిగించాలన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ఆరోగ్య ఆంధ్రకు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్.ఆర్.రఘుపతిరెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.బి.పరిమళదేవి, వైస్ ప్రిన్సిపల్ పి.రవి, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ కే.ఖాజా హుస్సేన్, వాలెంటీర్లు, అధ్యాపక, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి గారి మృతికి సిపిఐ జిల్లా సమితి సంతాపం

**కర్నూలు, ఆగస్టు 23, ప్రభాతవార్త ప్రతినిధి:**

కర్నూలు భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు సిపిఐ పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ నల్లగొండ పార్లమెంటు సభ్యులు, ఉత్తమ పార్లమెంటేరియన్, సురవరం సుధాకర్ రెడ్డి గారు హైదరాబాదు లో అనారోగ్యంతో మృతి చెందడం దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి, కార్మిక, కర్షకులు కష్టజీవులకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఒక ప్రకటనలో సిపిఐ కర్నూలు జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పేద ప్రజలు కార్మికులు కష్టజీవుల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని, సురవరం సుధాకర్ రెడ్డి గారికి చిన్న నాటి నుండి కర్నూలు జిల్లాతో ఎనలేని అనుబంధ ముందని ప్రాథమిక విద్యాభ్యాసం తో పాటు ఇంటర్మీడియట్, డిగ్రీ, కర్నూలులో చదువుకున్నాడని ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శిగా కర్నూలు పట్టణంలో ఆనాడు పాఠశాల లు కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూ ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శిగా పనిచేశారని జాతీయ స్థాయిలో విద్యార్థి, యువజన సంఘాల ప్రధాన కార్యదర్శిగా పని చేశారని, 1994 లో జిల్లాలో డోన్ అసెంబ్లీ స్థానం నుండి అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి పై పోటీ చేశారని, జిల్లాలో జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని, మొలగవల్లి గ్రామంలో జరిగిన భూపోరాటానికి నాయకత్వం వహించి 1100 ఎకరాల మిగులు భూములను పేదలకు పంపిణీ చేసిన చరిత్ర ఆయనకు కలదని, జిల్లాలో భూస్వామ్య, పెత్తందారితనానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించి అండగా నిలిచారని, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కాలంలో వామపక్ష ఉద్యమానికి ఎనలేని కృషి చేశారని అలాంటి గొప్ప నాయకుడు మృతి చెందడం పేద ప్రజలకు, కార్మిక, కర్షకులకు తీరని లోటని సిపిఐ జిల్లా సమితి తరపున ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు బి.గిడ్డయ్య తెలియజేశారు.

## టీజీటీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కల్లె మహేశ్ బాబు



**కర్నూలు ఆగస్టు 23 : ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన కురువ కల్లె మహేశ్ బాబు ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ) లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తెలుగులో స్కోర్ 85.20 సాధించినందుకు కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న ప్రధాన కార్యదర్శి ఎం. కె. రంగస్వామి మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలమ్మ ప్రదానకార్యదర్శి అనిత ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, బి.వేంకటేశ్వర్లు కోశాధికారి కె సి నాగన్న సహయ కార్యదర్శి కోత్తపల్లి దేవేంద్ర, బి. సి. తిరుపాల్, పెద్దపాడు పుల్లన్న పాల్గొని అభినందనలు తెలిపారు. కురువ కులస్థులు తమ పిల్లలకు విద్య నేర్పించాలని విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబానికి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి

**– ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ**

**ఆదోనిలీగల్, ఆగస్టు23, ప్రభాతవార్త;**



ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలని ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ పేర్కొన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం మండలంలోని విరుపాపురం గ్రామంలో నిర్వహించారు. హాజరైన జడ్జి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ సివిల్ తగాదాలను, క్రిమినల్ కేసులను సత్వరమే పరిష్కరించుకో వచ్చన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించుకున్న కేసులను అప్పీలు లేదని, అవార్డు గురించి తెలియజేశారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని, చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై తెలియజేశారు. 18 యేళ్లల్లోపు బాలికలకు వివాహాలు చేయరాదని, ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే శిక్షార్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

**– ఎంపీడిఓ**

**పాములపాడు రూరల్, ఆగష్టు 23, ప్రభాతవార్తః**



ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రలో ప్రతిఒక్కరు భాగ స్వాములు కావాలన్నారు. శనివారం పాముల పాడు మోడల్‌స్కూల్ నందు విద్యార్థులకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర పై అవగాహన కల్పించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని మొక్కలు నాటుదామని ప్లాస్టిక్ వస్తువులు నియంత్రిస్తామని విదార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాని న్ని నియంత్రిస్తామని తెలిపారు. ఈవోఆర్డీ సులోచన, పాఠశాల ప్రిన్సిపాల్ నాగ రవీ ం ద్ర, పాల్గొన్నారు.

## వృద్దులకు ఇంటి దగ్గరకే రేషన్ సరుకులు ఇవ్వాలి

**గోనెగండ్ల, ఆగస్టు 23, ప్రభాతవార్త**



65ఏళ్ల పై పడిన వృద్దులకు మండలంలోని ప్రతి గ్రామంలో రేషన్‌దుఖాణ దారులు తప్పని సరిగా వారి ఇంటి దగ్గ రకు వెళ్లి రేషన్ సరుకులు అందజేయాలని లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రాజేశ్వరి అన్నారు. శనివారం మండల పరిధిలోని వేముగోడు గ్రామంలోని 1320017 రేషన్ దుఖానంను తనిఖీ చేశారు. స్టాక్ నిలువను పరిశీలించారు. అలాగే దుఖాణంలో 65 ఏళ్లు పై పడిన వృద్దులు ఎంత మంది ఉన్నారు. వారికి రేషన్ సరుకులు అందజేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్డు దారులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా రేషన్ పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తిలో మొగ్గలురాలటం కాయలకుళ్లు నివారణ చర్యలు అవసరం

**గోనెగండ్ల, ఆగస్టు 23, ప్రభాతవార్త :** నిరవదికంగా కురిసిన వర్షాలకు పత్తి పంటలో మొగ్గ, పూత, పిందే రాలటం జరుగుతుందని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వీటి నివారణ కోసం పోటాషియం నైట్రేట్ 5గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. తరువాత ప్లోనెఫిక్స్ 1మిల్లీలీటర్‌ను ఐదు లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు. కాయలపై మచ్చలు ఏర్పడి పెద్దవిగా మారి కాయలు కుళ్లి పోయే అవకాశం ఉందన్నారు. కాయల కుళ్లు నివారణకు కాపర్ అకి స్క్లోరైడ్ 30 గ్రాములు స్ట్రెప్లోసైక్లిన్ 1 గ్రాములు పది లీటర్ నీటిలో నీటిలో కులుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. యాజమాన్య పద్దతులు పాటిస్తే నివారణ దగ్గుతుందన్నారు. రైతులు ఈ సూచనలను పాటించాలన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న గ్రామస్తులు

**: బడి అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం**



**ప్యాపిలి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో పాఠశాల ఆవరణలో వాన నీటి నిల్వల వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రజల దాతృత్వం వల్ల తొలగిపోయాయి. గత కొద్దిరోజులుగా కురిసిన వానల వల్ల బడి ప్రాంగణం బురదమయంగా మారి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించిన గ్రామ ప్రజలు దాతృత్వాన్ని చాటుకున్నారు. వాన నీటితో ఉన్న పాఠశాల ప్రాంగణంలో నీళ్లు ఉండటాన్ని పిల్లలు పాఠశాలకు అవస్థలు పడుతూ వెళ్లడాన్ని గమనించిన ప్రజలు రంగంలోకి దిగారు. గ్రామంలోని ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి శనివారం దాదాపు 40 ట్రాక్టర్ల మట్టిని పాఠశాల ఆవరణలో వేసి చదును చేయించారు. 50 వేల రూపాయలను ఖర్చు చేసి పాఠశాలను చదును చేసి గ్రామస్తులు మమకారం చూపడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ఆగస్టు 15న పాఠశాల పూర్వ విద్యార్థులు మైక్, పిల్లలకు విలువైన బహుమతులు దాదాపు 25 వేలు ఇవ్వడం, అత్యంత దారుణంగా ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రత్యేక చొరవ చూపడం గొప్ప విషయమని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిలో పాలు పంచు కోవాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేసిన గ్రామ నాయకులు దివాకర్ రెడ్డి, ఎంపీటీసీ రామ్మోహన్ రెడ్డి, గ్రామ ట్రాక్టర్ యజమానులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**– ఫాస్ట్‌ఫుడ్ జోలికి కెళ్లొద్దు.. – నైపుణ్యాభివృద్ధి కో ఆర్డినేటర్ శ్రీనివాస్**

**ఆదోని, ఆగస్టు23, ప్రభాతవార్త;**



స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రుతుపవనాల ప్రభావం, ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవ గాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నైపుణ్యాభివృద్ధి కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రతిఒక్కరూ తాగునీటిని కాచి చల్లార్చి తాగాలన్నారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగడం వల్ల ఎన్నో రోగాల బారి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. రోడ్డు పక్కల, కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు ఫాస్ట్‌ఫుడ్ జోలికి వెళ్లరాదన్నారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల అధ్యాపకులు ఎర్రిస్వామి, మధు, రాంకిషన్, ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జొనాథన్ విక్లిఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ కార్య నిర్వహణ సమావేశమునకు హాజరు అవ్వాలి

**: చిప్పగిరి తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్**



**చిప్పగిరి, ఆగస్టు, 23, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 13న జరుగు రెడ్ క్రాస్ సొసైటీ కార్య నిర్వహణ సమావేశమునకు సభ్యత్వం ఉన్న వారందరూ కూడా తప్పనిసరిగా హాజరవ్వాలని తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్య నిర్వహణ కమిటీ సెప్టెంబర్ 15 నాటికి ముగియనున్న నేపథ్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడానికి రెడ్ క్రాస్ పాట్రన్లు, వైసు పాట్రన్లు జీవితకాల సభ్యులు మరియు అసోసియేట్ సభ్యులు సాధారణ సమావేశం సెప్టెంబర్ 13న 11 గంటలకు కర్నూలు సునయన ఆడిటోరియం లో జరుగుతుందన్నారు. సమావేశమునకు కలెక్టర్ రంజిత్ భాష, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ అధ్యక్షత వహిస్తారన్నారు. సభ్యులందరూ కూడా తప్పనిసరిగా హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆర్ ఐ సునీత సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు జూనియర్ అసిస్టెంట్ విరేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా 28న ప్రతిజ్ఞ దినంగా పాటించండి





**ఆత్మకూరు, ఆగష్టు23, ప్రభాతవార్త :** స్మార్ట్ మీటర్లు, ట్రూ ఆఫ్ చార్జీలు ఉపసంహరించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి రణధీర్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నాటి విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరం ఆగష్టు 28న బషీర్బాగ్‌లో జరిగిన కాల్పుల్లో మరణించిన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలు అమరులయారన్నారు. ప్రభుత్వం తాజాగా మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఆగష్టు 28న ప్రతిజ్ఞ దినంగా నిర్వహించాలని వారు పిలుపు నిచ్చారు. ఆదాని యంత్రాంగం బలవంతంగా ఇళ్లలోకి వెళ్లీ మీటర్లు పెడుతున్న చర్యలను ప్రజలు తిరస్కరించాలని వారు కోరారు. సిపిఎం నాయకులు రామ్ నాయక్, సురేంద్ర, ఇస్మాయిల్, నాగేశ్వరరావు, సద్దాం, బాస్కర్, మంజుల, మీనాక్షమ్మ, పాల్గోన్నారు.

## దర్గాలో వచ్చే భక్తులకు నీళ్లు సమస్య తలెత్తకుండా చూస్తాం

**ఎల్లార్తి దర్గా నిర్వాహకుడు షాపిర్ ఖాన్**

**హోళగుంద, ఆగస్టు 23, ప్రభాతవార్త :**



ఎల్లార్తికి వెలసిన హజరత్ షే క్షావలి షాషావలి దర్గాలకు వచ్చే భక్తులకు నీళ్ల సమస్య తలెత్తకుండా చూస్తానని ఎల్లార్తి దర్గా నిర్వాహకులు షాపిర్ ఖాన్ కే సర్దార్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమావాస్య సందర్భంగా 2000 లీటర్ల నీటి ట్యాంకు నూతనంగా ఏర్పాటు చేశామన్నారు ఎల్లార్తి దర్గాలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని భక్తులకు సూచించారు. శ్రావణమాసంధి శ్రావణమాసం అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ఫాతిమాలు చేయించారన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు. ప్రతి గురువారం దర్గాలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధప్ప మల్లయ్య వన్నూర్ వలి సర్దార్ భక్తదులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు ధరఖాస్తులు



**బనగానపల్లె, ఆగష్టు 23, ప్రభాతవార్తః** పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఖాళీగా అతిథి పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలిత ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. అందులో భాగంగా కంప్యూటర్ సైన్సు రెండు పోస్టులు, జంతుశాస్త్రం, ఒకటి, హీస్టరీ ఒకటి, ఫిజికల్ డైరెక్టర్ ఒకటి, మ్యాథమెటిక్స్ ఒకటి, తెలుగు ఒకటి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ లలితా మాట్లాడుతూ పోస్టులకు ధరకాస్తు చేసుకోవడానికి పీజీలో కనీసం 55 శాతం మార్కులు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు అర్హతగా ఉండాలని ఆమె తెలిపారు. నెట్, సెట్, పిహెచ్‌డి బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. అసక్తిగల ఈనెల 30 లోపు కళాశాలలో ధరఖాస్తులు సమర్పించవచ్చని ఆమె తెలిపారు. సెప్టెంబర్ 3న కళాశాలలోనే ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రవ్యాప్త విద్యారంగ సవాళ్లు అధ్యయనం చేసి ఉద్యమం ఉధృతం.

**కర్నూలు ఆగస్టు 23 : ప్రభాతవార్త ప్రతినిధి :**

స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఏపీ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలోని సవాళ్లను అధ్యయనం చేసి పరిష్కరించడానికి ఆంధ్ర ఎడ్యుకేషన్ మూమెంట్ అనే మహా ఉద్యమాన్ని ప్రకటించిందని ఎస్ ఐ ఓ రాష్ట్ర అధ్యక్షులు అమీర్ ఫాహద్ అన్నారు. శనివారం ఉమర్ అరబిక్ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న జమాతే ఇస్లామి హింద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలోని సవాళ్లను అధ్యయనం చేసి పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ మూమెంట్ అనే మహా ఉద్యమాన్ని ప్రకటించిన అన్నారు. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు కొన సాగుతుందన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విధాన నిర్మాతలు సమాజంలోని వివిధ వర్గాలు కలిసి విశ్లేషణాత్మక చర్చలు అవగాహన కార్యక్రమాలు మరియు అమలు చేయగల పరిష్కారాలను రూపొందిస్తామన్నారు. ఈ లోటుపాట్లను పూరించేందుకు ఆంధ్ర ఎడ్యుకేషనల్ మూమెంట్ అన్వేషణ ప్రజల భాగస్వామ్యం మరియు విద్యార్థుల శక్తి వంతీకరణ పై దృష్టి సారిస్తుందన్నారు. రాష్ట్రంలోని విద్యా స్థితి పాఠశాల మరియు ఉన్నత విద్య యొక్క ప్రస్తుత పరిస్థితి ప్రవేశాలు మరియు డ్రాప్ అవుట్స్ రేట్లు పట్టణ, గ్రామీణ విద్యా అసమానతలు. రాష్ట్ర విద్యా విధానం బడ్జెట్ మరియు కేటాయింపులు. ప్రభుత్వ విధానాల విశ్లేషణ , సమాన వనరుల పంపిణీ సిఫారసులవ్యయ విధానాల సమీక్ష, సమాన వనరుల పంపిణీకి సిఫారసులు, విద్యాహక్కు చట్టం ఆంధ్రప్రదేశ్లో అమలు స్థితి, విద్యను అడ్డంకుల గుర్తింపు, పూర్తి అమలకు వ్యూహాలు. లాంటివి చేసి అందరికీ విద్య ఉన్నత విద్య ప్రతిభ పై ఆన్లైన్ కాన్ఫరెన్స్లో డ్రాప్స్ సమస్యలపై డోర్ టూ డోర్ పర్యటనలు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపి ప్రభుత్వం పై ఒత్తిడి చేయడానికి ఈ ఉద్యమం తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజర్ అబ్దుల్ ముజీబ్, అధ్యక్షులు మన్సూర్ అహ్మద్ ,యూనిట్ కార్యదర్శి అబ్దుల్లా, జమాత్ మెంబర్ జఫరుల్లా పాల్గొన్నారు.

# విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : ఎస్ ఐ



మహానంది, ఆగస్టు 23, ప్రభాతవార్త:

మహానంది మండలం వినాయకచవితి పండుగ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకునేందుకు కమిటీ తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం మహానంది పోలీస్‌స్టేషన్‌లో గణేష్‌ఉత్సవ కమిటీ సభ్యులు నాయకులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవ కమిటీ వారు సింగిల్ విండో ద్వారా వెబ్‌లోకి వెళ్లి తమ మొబైల్ నంబర్‌లో ఓటిపి ద్వారా లాగిన్ అయి అప్లికేషన్ సబ్మింట్ చేయాలన్నారు. పోలీసులు రెక్టిఫై చేసిన తరువాత బార్‌కోడ్ డౌన్‌లోడ్ చేసి మండపం వద్ద అతికించాలన్నారు. కనీసం ఐదు మంది సభ్యులతోకమిటీ ఏర్పాటుచేసి వారి గుర్తింపుకార్డులో నకలు పోలీసులకు సూచించి అనుమతిపొందాలన్నారు. విద్యుత్‌శాఖ అనుమతులు, మండపంలో ఇసుక, నీటి బిందెలు సిద్ధం ఉంచాలన్నారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవ రోజుల సంఖ్య, నిమజ్జనం తేది, సమయం మార్గాల వివరాలు తెలిపాలన్నారు. వినాయకచవితి ఉత్సవాలు ఎదుటివారికి ఇబ్బంది కలగకుండ నిర్వహించుకోవాలన్నారు. చెత్తకాలుష్యం ఉపయోగించరాదని ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ స్పీకర్లు ఉపయోగించరాదన్నారు. రాత్రి సమయంలో మండలపాల వద్ద కమిటీ సభ్యులు కాపాల ఉండాలన్నారు. ఊరేగింపులో డీజే శబ్దాలు, అశ్లీల డ్యాన్సులు ఉండరాదన్నారు. పోలీస్‌శాఖ సూచనలు పాటించాలన్నారు. పెద్ద మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. పండగ రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రశాంతవాతావరణంలో వినాయకచవితి పండుగ జరుపుకోవాలి

: పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్య



ఆలూరు రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త : వినాయకచవితి పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్య సూచించారు. వినాయకచవితి పండుగ సందర్భంగా ఆలూరు సిఐ రవిశకర్‌రెడ్డి, , ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాషలు ఆలూరు శాంతికమిటీ సభ్యులతో శనివారం సమావేశం ఏర్పాటుచేసి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఆలూరులో జరిగే వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా ప్రజలందరు శాంతి, భక్తితో మంచి వాతావరణంలో పండుగను జరుపుకోవాలన్నారు. అనుమతి కొరకు దరఖాస్తు చేసే ప్రక్రియ, సూచనలు, బహిరంగప్రదేశాల్లో ఏర్పాటుచేసే వినాయక మండపాలకు సంబంధిత పోలీసుశాఖ నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. మండప నిర్వాహకుల కొరకు ఆన్‌లైన్ సౌకర్యం ద్వారా సులభంగా అనుమతులు పొందవచ్చునన్నారు. విగ్రహ నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామన్నారు. నిర్వాహకులు, భక్తులు పోలీసు సిబ్బది సూచనలను పాటిస్తూ నిమజ్జనం నిర్వహించాలన్నారు. శాంతిభద్రతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకూడదన్నారు. పండుగ సందర్భంగా ఏవిధమైన విభేదాలు, వివాదాలు, మత పరమైన సంఘర్షణలు జరగకూడదన్నారు. పరస్పర గౌరవ భావనతో సామరస్య వాతావరణంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. మైకులు వినియోగించే సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన పరిమిత శబ్దస్థాయిని పాటించాలని డిఎస్‌పి సూచించారు. ఆలూరు సిఐ మాట్లాడుతూ రాత్రి 10గంటల తర్వాత అధికశబ్దం చేయకూడదన్నారు. నిబంధనలు ఉల్లఘించిన వారిపై చర్యలు తప్పవన్నారు. ప్రజలంతా కలిసికట్టుగా వినాయకచవితి పండుగను భక్తి, శాంతితో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ తెలియజేశారు.

## 25న నగరపాలక సర్వసభ్య సమావేశం

కర్నూలు ఆగస్టు 23 ప్రభాతవార్త :

ఈ నెల 2న అనివార్య కారణాల వల్ల వాయిదా పడిన నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశం తిరిగి ఈ నెల 25 సోమవారం నాడు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సమావేశం జరుగుతుందని, గత సమావేశంలో చర్చించని అంశాలపై పాలకవర్గం ఈ సమావేశంలో చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటుందని కమిషనర్ పేర్కొన్నారు.

## రహదారులపై ఆక్రమణల తొలగింపు..

నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ..

: ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే అడ్డంకులపై ప్రత్యేక డ్రైవ్




కర్నూలు ఆగస్టు 23 ప్రభాతవార్త :

కర్నూలు నగరంలోని రహదారులపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న తోపుడు బండ్లు, హోర్డింగులు, బోర్డులు, స్టాల్స్, వాహనాలను తొలగించేందుకు శనివారం నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. నగర వీధుల్లో అనధికారికంగా నిలిపి ఉంచిన తోపుడు బండ్ల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, ప్రమాదాల అవకాశం పెరుగుతోందని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం, రహదారి భద్రత కోసం ఈ డ్రైవ్ చేపట్టామని తెలిపారు. రోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న తోపుడు బండ్లు, అనధికారిక స్టాళ్లు వెంటనే తొలగించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కర్నూలును స్వచ్ఛంగా, క్రమబద్ధంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని నిమజ్జనానికి ఏర్పాట్ల పరిశీలన

: దద్దనాల ప్రాజెక్టును పరిశీలించిన సీఐ ప్రవీణ్ కుమార్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు టంగుటూరి శీనయ్య



బనగానపల్లె రూరల్,ఆగస్టు 23, ప్రభాతవార్త:

బనగానపల్లె మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో గణనాధునికి పూజలు చేసిన తర్వాత నిమజ్జనం రోజు దద్దనాల ప్రాజెక్టులో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ మేరకు శనివారం నాడు బనగానపల్లె పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ దుగ్గిరెడ్డి లు కలిసి గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డి, తదితరులు కలిసి దద్దనాల ప్రాజెక్టు నిమజ్జన స్థలాలు పరిశీలించారు. నిమజ్జనానికి కావాల్సిన పరికరాలు క్రేన్ తదితర అవసరాలను గుర్తించి భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లలను చేయడం జరుగుతుంది. ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సీఐ ప్రవీణ్ కుమార్ సూచించారు . ఈ కార్యక్రమంలో మీరాపురం బత్తుల భాస్కర్ రెడ్డి, కోడి నాగేష్ బాబు, బండి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలి

– ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ

గడివేముల, ఆగస్టు23, ప్రభాతవార్త; మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల వారి అనుమతి తీసుకోవాలని ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. శనివారం ఆయన వినాయక విగ్రహాలను నెలకొల్పే నిర్వాహకులతో సమావేశమై మాట్లాడారు. పోలీసుల అనుమతి పొందిన వారు విగ్రహం ఏర్పాటు చేసిన ఈ టెంట్ ద్వారా కివ్ఆర్ కోడ్ పొంది విగ్రహ మండపం వద్ద ఉంచాలన్నారు. విగ్రహం ఏర్పాటు దగ్గర నుంచి నిమజ్జనం వరకు ఆర్గనైజర్లే పూర్తి బాధ్యత వహించాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతిలేదని, అందరూ ప్రశాంతంగా పండగ జరుపుకోవాలన్నారు. రాత్రి 10 గంటలు తర్వాత ఎలాంటి కార్యక్రమాలు పెట్టరాదని, నిమజ్జన కార్యక్రమం చీకటి పడేలోపు పూర్తి చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామలింగారెడ్డి, కానిస్టేబుళ్లు చెన్నయ్య, హిమామ్, ప్రసాద్, విగ్రహాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# కీ పెర్ఫారెన్స్ ఇండికేటర్స్ త్వరితగతిన నమోదు చేయండి

– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల టెక్కె, 23 ఆగస్టు, ప్రభాతవార్త:

వివిధ శాఖలకు పురోగతికి సంబంధించిన కీ పెర్ఫారెన్స్ ఇండికేటర్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖలకు సంబంధించిన కీ ఫెర్ఫారెన్స్ ఇండికేటర్స్, ఆర్టీజీఎస్ లెన్స్‌పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శాఖల పురోగతి కోసం కీ ఫెర్ఫారెన్స్ ఇండికేటర్స్‌ను కేటాయించడం జరిగిందన్నారు. సదరు ఇండికేటర్స్ ఆధారంగా శాఖల పురోగతిపై ఉన్నతాధికారుల సమీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు.



జిల్లా అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సరైన వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆర్టీజీఎస్ లెన్స్ సైట్‌లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలన్నారు. సమావేశంలో సీపీఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం రాఘవేంద్రస్వామి సన్నిధిలో టీడీపీ జిల్లా అధ్యక్షులు

– స్వామివారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

మంత్రాలయం, ఆగస్టు23, ప్రభాతవార్త;

మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి వారి సన్నిధిలో కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి శనివారం అమావాస్య సందర్భంగా దర్శించుకున్నారు. ఆలయంలో పూజారులు ఆయనకు ప్రత్యేక స్వాగతం పలికారు. పాలకుర్తి తిక్కారెడ్డి ముందుగా శ్రీ మంచాలమ్మదేవి దర్శనం చేసుకుని శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు స్వామివారి శాలువా, పూలమాలతో సన్మానించి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల



కన్వీనర్ పన్నాగ వెంకటేశప్పస్వామి, యల్లారెడ్డి, మాధవరం అమరనాథ్‌రెడ్డి, విజయరమిరెడ్డి, భీమన్న ఆచారి, వట్టెప్పగారి నరసింహులు, రామకృష్ణ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కరత లేకుండా చూడాలి



నంద్యాల హాస్పటల్,ఆగస్టు 23,ప్రభాతవార్త:

నంద్యాల నియోజకవర్గంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూసి రైతులకు అవసరమయ్యే స్టాకును తెప్పించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి కోరారు. శనివారం బొమ్మలసత్రం సమీపంలో ఉన్న మార్క్‌ఫెడ్ కార్యాలయంలో మేనేజర్ హరినాథ్‌రెడ్డిని కలిసి యూరియాపై చర్చించి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవడంతో సాగుకు అనుకూలంగా ఉందని వారికి కావలసిన ఎరువులు యూరియా యూరియా డిఏపి అందేలా చూడాలన్నారు.

## దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు

: అడిషనల్ ఎస్పీ అడ్మినహుస్సేన్ పీరా

: జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రకాశం పంతుల జయంతి..నివాళి



కర్నూలు ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:

దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌హుస్సేన్ పీరా పేర్కొన్నారు. దివంగత ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులైన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీకృష్ణమోహన్‌లు కలిసి శనివారం జిల్లా పోలీసుకార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన హుస్సేన్ పీరా మాట్లాడారు. ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో సవాళ్లను అధిగమించి ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడని కొనియాడారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారన్నారు..మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో ఆంధ్రకేసరిగా చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , ఆర్ ఐ లు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్, ఆర్ ఎస్సైలు , తదితరులు పాల్గొన్నారు.

## ఉలిక్కిపడ్డ కనకవీడు గ్రామ ప్రజలు

– ఇళ్ళలోకి వందల మంది పోలీసులు

– అనుమానాస్పద వస్తువులు తీసుకెళ్లారు



నందవరం, ఆగస్టు 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో తెల్లవారుజామున ఒక్కసారిగా ప్రజలకు టెన్షన్ వాతావరణం నెలకొంది. కర్నూలు జిల్లా ఎస్పీ, ఎమ్మిగనూరు డిఎస్పీ అదేశాల మేరకు శనివారం ఆ గ్రామంలో భారీ ఎత్తున పోలీసులు ప్రవేశించి తనిఖీలు నిర్వహించారు. సబ్ డివిజన్‌పోలీస్‌కు సంబంధించి ఐదు మంది సిఐలు, ఎస్ఐలు మరియు సుమారు 50 మంది పోలీసులతో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. పోలీసులు కార్డెన్ సెర్చ్‌లో భాగంగానే ఇళ్లన్నింటిని అనువణువునా తనిఖీచేశారు. ఏవరు ఉహించని విధంగా ఒక్కసారిగా గ్రామంలోకి ప్రవేశించి పోలీసులు ఒక్కొ ఇంటిని పూర్తిగా గాలించారు. కార్డెన్ సెర్చ్ జరుగుతున్న సమాచారం తెలియకపోవడంతో కనకవీడు గ్రామస్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడుతూ భయాందోళనకు గురయ్యారు. పోలీసులు నిషేధిత పదార్థాలు, మావోయిస్టు సంబంధిత వస్తువులు ఆయుధాలు వంటి అనుమానస్పద వస్తువులు తీసుకెళ్లారు. సుమారు ఆ గ్రామంలో కొన్ని గంటల పాటు కార్డెన్ సెర్చ్ సాగించారు. ఈసందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బివి మధుసూధన్‌రావు మాట్లాడుతూ కనకవీడు గ్రామం చేడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీషిటర్లు మరియు గుమానీల యొక్క ఇళ్ళను తరుచూ ప్రజాశాంతికి భంగం కలిగించేవాళ ్ళ ఇళ్లు తనిఖీచేయడం జరిగింది. ప్రజలందరు శాంతిని పాటించాలని రాబోయే వినాయకచవితి ఉత్సవాల్లో ఎటువంటి కొట్లాటలు లేకుండా పండుగను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని గోడవలకు దిగినయెడల నేరస్థుల మీద చట్టరీత్యా కేసు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనివాసులు, కోసిగి సిఐ మంజునాధ్, మంత్రాలయం సిఐ రామాంజలు, గోనెగండ్ల సిఐ, నందవరం ఎస్ఐ కేశవ తదితర పోలీసు బలగాలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని

మిడుతూరు,ఆగస్టు 23,ప్రభాతవార్త:



ఈ నెల 27న జరిగే వినాయక చవితి పండుగను ప్రశాంత ఆతావరణంలో జరుపుకోవాలని మిడుతూరు ఎస్సై ఓబులేష్ తెలిపారు. శనివారం వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతు వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసు వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మండపాల వద్ద డిజేలు పెట్టరాదని, మండపాల వద్ద తప్పని నిర్వాహకులు సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని, రాత్రులందు నిర్వాహకులు భాధ్యతగా ఉండాలని, విగ్రహాలు ఏర్పాటుకు సంభంధిచి పూర్తి వివరాలు క్యూఆర్‌కోడ్ ద్వారా ఉంచాలని ఆయన తెలిపారు. నిమజ్జనం సాయంత్రం లోపు ముగించాలని, ఇందులో చిన్నారులు, వృద్దులు పాల్గొనకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎఎస్సై సుబ్బయ్య, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత..!

: చెట్లను నాటదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

: డి ఎల్ పి ఓ తిమ్మక్క, గుడిసె ఆది కృష్ణమ్మ




ఆదోనిఆగస్టు 23 ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యతని డిఎల్పిఒ తిమ్మక్క టిడిపి మాజీ ఇంచార్జ్ ఆది గుడిసె కృష్ణ అమ్మ అన్నారు శనివారం ఉదయం మండిగిరి గ్రామపంచాయతీ పరిధిలో డిఎల్పిఒ అధికారి తిమ్మక్క మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆదే కృష్ణమ్మ పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం మరియు చెట్టును నాటి పర్యావరణానికి తోడ్పడుదాం అనే నినాదాలతో మండిగిరి గ్రామ పంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. హాస్టల్ విద్యార్థులకు చేతులను పరిశుభ్రంగా ఎలా ఉంచుకోవాలని చెప్పి ఏఎన్ఎం వివరించారు మరియు హాస్టల్లోనే చెట్లను నాటి పర్యావరణ పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎక్స్ ఎంపీపీ మురళి , శ్రీనివాస్ చౌదరి అనిమిరెడ్డి బాబురావు నాగన్న దేవేంద్ర జనసేన నాయకులు ప్రకష్ మరియు విద్యార్థులు ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు శానిటేషన్ వర్కర్లు పంచాయితీ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలి

– కౌతాళం సీఐ అశోక్‌కుమార్



కౌతాళంరూరల్, ఆగస్టు23, ప్రభాతవార్త; మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల వారి అనుమతి తీసుకోవాలని కౌతాళం సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. వినాయక విగ్రహాలను నెలకొల్పే నిర్వాహకులతో శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సమావేశమై సీఐ మాట్లాడారు. పోలీసుల అనుమతి పొందిన వారు విగ్రహం ఏర్పాటు చేసిన ఈ టెంట్ ద్వారా కివ్ఆర్ కోడ్ పొంది విగ్రహ మండపం వద్ద ఉంచాలన్నారు. విగ్రహం ఏర్పాటు దగ్గర నుంచి నిమజ్జనం వరకు ఆర్గనైజర్లే పూర్తి బాధ్యత వహించాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతిలేదని, అందరూ ప్రశాంతంగా పండగ జరుపుకోవాలన్నారు. రాత్రి 10 గంటలు తర్వాత ఎలాంటి కార్యక్రమాలు పెట్టరాదని, నిమజ్జన కార్యక్రమం చీకటి పడేలోపు పూర్తి చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవకమిటీ నిర్వాహకులు, మత పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీలకు సూచనలు సలహాలు

– సిఐ రమేష్‌బాబు



కొలిమిగుండ్ల, ఆగష్టు 23, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో శనివారం రోజు మండలంలోని గ్రామాల వినాయక చవితి కమిటీ సభ్యులకు అందరిని సమావేశపరిచి వినాయచవితి సందర ్బంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. వినాయక మండపాలలో ఎలాంటి ప్రాణపాయం కలుగకుండా కరెంటు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు గ్రామాల్లో విగ్రహాలు నిలబెట్టాలంటే తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని పోలీసులు విధించిన షరతులకు లోబడి వినాయకచవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీలు బాధ్యత తీసుకొని ఏదైనా సమస్య ఉంటే వెంటనే మా దృష్టికి తెలియజేయాలని తెలిపారు. ముఖ్యంగా నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు సిఐ రమేష్‌బాబు తెలియజేశారు.

## ట్రేస్‌చేసిన 53 మొబైల్స్‌ను ఫిర్యాదుదారులకు అందజేత

ఆళ్లగడ్డ, ఆగష్టు 23, ప్రభాతవార్త:

ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌పరిధిలో పోలీసులు ట్రేస్ చేసిన 53 మొబైల్ ఫోన్లను శనివారం డిఎస్పీకార్యాలయంలో డిఎస్పీ కె ప్రమోద్ ఆధ్వర్యంలో ఫిర్యాదిదారులకు అందజేశారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే బాధితులు సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే సిఈఐఆర్ పోర్టల్‌లో లాస్ మొబైల్ వివరాలు నమోదుచేయాలన్నారు. పోలీస్ చాట్ బాట్ నంబర్ 9121101107కు సందేశం పంపి అవసరమైన వివరాలు నింపాలని తెలిపారు. ఈవివరాలు సెంట్రల్ డేటా బెస్‌లోకి చేరి, మొబైల్‌ను ట్రేస్‌చేసిన తరువాత యజమానులకు సురక్షితంగా తిరిగి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మార్గదర్శకత్వంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసులు పౌరులుగా చేరువగా ఉంటూ టెక్నాలజీ అధారంగా సేవలు అందిస్తున్నారని ఈసదుపాయాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.